14 నుండి జరుగు ప్రచార బేరిని జయప్రదం చేయండి

సీపీఎం, సీపీఐలు పిలుపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 14 నుండి జరుగు ప్రచార బేరి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి శ్రీరామ్మూర్తి, సిపిఎం జిల్లా కార్యదర్శి డి గోవిందరావు లు పిలుపు నిచ్చారు. ప్రచార భేరి పోస్టర్ ఆవిష్కరణ కామ్రేడ్. ఎన్ఆర్ దాసరి క్రాంతి భవనంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సైకిల్ యాత్రలు, పాదయాత్రలు, సభలు సమావేశాలు, ఇంటింట కరపత్రాల ద్వారా ప్రచారం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశాన్ని, వనరులను దోచుకుంటున్న మోడీ, షా, అదానీ త్రయం మోదాని దోపిడి పైన, కేంద్ర ప్రభుత్వ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 14 అంబేద్కర్ జయంతి రోజు నుండి రాజకీయ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు. మోదానీ త్రయం చేస్తున్న దోపిడీ, దుర్మార్గాలు, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం, ప్రజల ఆస్తులు, సహజ వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టడంపై ప్రజలకు వివరించేందుకు ఏప్రిల్ 14వ తేదీ నుండి నెలాఖరు వరకు సిపిఎం, సిపిఐ ఉమ్మడిగా రాజకీయ ప్రచార బేరి నిర్వహిస్తున్నామని వారన్నారు. దీనిలో భాగంగా పాదయాత్రలు, సభలు నిర్వహించడంతో పాటు వార్డుల్లో, గ్రామాల్లో ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు కేంద్రం మోపుతున్న బారాలను వివరిస్తామని తెలిపారు. ప్రస్తుతం పార్లమెంటులో ప్రజాస్వామ్యం గొంతు నొక్కి బావప్రకటన స్వేచ్ఛను అనిచి వేస్తున్నారని వారన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి చిన్న కేసులో రెండు సంవత్సరాల శిక్ష పడితే దాన్ని అడ్డుపెట్టుకొని అతని సభ్యత్వాన్ని రద్దుచేసి ప్రతిపక్షాలపై బెదిరింపు చర్యలకు దిగారని వారు విమర్శించారు. మోదానీ ఆక్రమాలపై పార్లమెంటులో చర్చ జరుగుతుందని. అయినా లక్ష కోట్ల కుంభకోణంపై ప్రధాన మోడీ నోరెత్తడం లేదని తెలిపారు. అన్నీ ప్రతిపక్ష పార్టీలు ఆదానీ అవినీతిపై చర్చకు పట్టుబదుతున్నా ప్రధాని ఇప్పటివరకు నోరెత్తకపోవడం అంటే దేశానికి ఏ సందేశం ఇస్తున్నారని వారు ప్రశ్నించారు. అవినీతి లో భాగం లేదని గాని, తమకు సంబంధం లేదని చెప్పలేకపోతున్నారని వారు విమర్శించారు. బిజెపి మతోన్మాదంపై వైసీపీ, టిడిపి, జనసేన నాయకులు నోరెత్తడం లేదని, మోడీని చూసి భయపడుతున్నారా అని వారు ప్రశ్నించారు. అవినీతిపై అన్ని ప్రతిపక్షాలు పార్లమెంటులో పోరాడుతుంటే వైసీపీ, టిడిపి ఎంపీలు చేతులు కట్టుకొని కూర్చున్నారని ఇది రాష్ట్రానికి అవమానమని వారన్నారు. దీనిపై ప్రజలకు సంజాయి ఇచ్చుకోవాల్సి వస్తుందని వారు తెలిపారు.

2024 ఎన్నికలను భహిష్కరిస్తాం

విశాలాంధ్ర-పలాస : రాష్ట్రంలో గిరిజనులను వైసీపీ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని బెంతు ఒరియా, బోయ, వాల్మీకి కులాలను షెడ్యూల్ తెగలలో చేర్చేందుకు తీసుకొచ్చిన జీవో నెం.52తో పాటు అసెంబ్లీలో చేరిన తీర్మాణాన్ని తక్షణమే రద్దు చేయకుంటే గిరిజనులంతా 2024 ఎన్నికలను బహిష్కరిస్తారని ఆదివాసీ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సవర జగన్నా యకులు, జిల్లా జెఎసి కోఆర్డినేటర్ సవర జగన్‌లు హెచ్చరించారు. బుధవారం కాశీబుగ్గలో జిల్లా జెఎసి అధ్యక్షులు సవర రాంబాబు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ ఈ నెల 19న జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని అడ్డుకుంటామని, గిరిజనులంతా ఏకమై ఉద్యమిస్తామని అన్నారు. గ్రామాల్లో గిరిజనులను ఉత్తేజ పరిచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటంను ఉధృక్తం చేస్తామని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్రమంతట గిరిజనులు మద్దతు పలికారని, 7 ఎమ్మెల్యేలను, ఒక ఎం.పిని గెలిపించి ఇచ్చినందుకు గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. 1965లో లోకుర్ కమిటీ నివేదిక పరిశీలించకుండా అసెంబ్లీ తీర్మాణం ఏలా చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది గిరిజనులు ఉన్నారని, కేవలం 6శాతం మాత్రమే రిజర్వేషన్ కల్పిస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం బోయ, వాల్మీ, నకిలి బెంతు ఒరియా కులాలను ఎస్టీలో చేర్పిస్తే పూర్తిగా గిరిజనులు ఉద్యోగ అవకాశాలకు దూరమవుతారని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం మార్చుకోకపోతే గద్దె దిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సవర చొక్కారావు, పి.ఈశ్వరరావు, సవర చంద్రశేఖర్, సవర మోహనరావు, లోకేశ్వరరావు, రామారావు, కుమారస్వామి, సవర కుమార్‌లు పాల్గొన్నారు.

కిల్లోయి పాఠశాలలో వంట పనులకు విద్యార్థులు!

విద్యార్థికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మందస : మండలం కిల్లోయి కాలనిలో గల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న టి.గోపికి ప్రమాదవశాత్తు కుడి చేయి కాలి తీవ్రగాయాలయ్యాయి. సోమవారం మధ్యాహ్నం జరిగిన ఈసంఘటనను ప్రధానోపాధ్యాయులు వసతి గృహ వార్డెన్లు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచడంతో తోటి విద్యార్థులు గోపి తల్లిదండ్రులు సీత, చిన్నలకు సమాచారం ఇచ్చి వెలుగులోకి తీసుకొచ్చారు. పలాస మున్సిపాలిటీ పరిధిలో సూదికొండ ప్రాంతంలో నివసిస్తున్న గోపిని చదివించేందుకు కిల్లోయి ఆశ్రమ పాఠశాలలో చేర్పించారు. అయితే ఆ పాఠశాలలో విద్యార్థులే వంటలు చేస్తుండడంతో గోపికి తీవ్రగాయాలయ్యాయి. గోపికి సరైన వైద్యం అందించకపోవడంతో చేయి ఇన్ఫెక్షన్‌కు గురై బాధ పడతుండడంతో తోటి విద్యార్థులు మంగళవారం తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వెంటనే వారు ఆశ్రమ పాఠశాలకు చేరుకొని చికిత్స కోసం పలాస ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించారు. అయితే ఆశ్రమ పాఠశాలలో గత కొంతకాలంగా విద్యార్థులతో వంట పనులు చేయించడం వలన ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. విద్యార్థి చేయి కాలినప్పటికీ ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవ హరించారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మందసలో ఉన్న ఎపిడబ్ల్యుయు ఆశ్రమ పాఠశాలలను అధికారులు సక్రమంగా తనిఖీ చేయకుండా సుదూర ప్రాంతాల నుంచి రాక పోకలు సాగిస్తుంటారు. ప్రతి శుక్రవారం పాఠశాలలో మెనును పరిశీలించి విద్యార్థులతో పాటు నిద్రించాల్సిన ఎపిడబ్ల్యుయు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గిరిజన సంఘ నాయకులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీనికి కారణమైన వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి : ఎఐఎస్ఎఫ్ - మండలం కిల్లోయి గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో వంటలు చేయిస్తూ వారితో వండించే కార్యక్రమం చేస్తుండగా 9వ తరగతి విద్యార్థి గోపికి వేడి పదార్థం పడడంతో కుడి చేయికి బాగా గాయమైందన్న సమాచారం తెలుసుకున్న ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్.రవి బుధవారం పాఠశాలకు వెళ్లి సంఘటన జరిగిన వివరాలను తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థి గోపిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనకు కారణమైన ప్రధానోపాధ్యాయులు, వార్డెన్‌పై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల చేత వంటలు చేయించడం ఏమిటని ప్రధానోపాధ్యాయులను ప్రశ్నిస్తే గోపి నీరు తాగేందుకు వెళ్లి జారి పడ్డాడని నిర్లక్ష్య సమాధానం ఇవ్వడం ఎంత వరకు సమంజసమని అన్నారు. సంఘటన జరిగిన రోజు తోటి విద్యార్థులతో కలిసి గోపి వంట చేస్తుండగా ప్రమాదం జరిగి గాయాలయ్యాయని, ఈ విషయమై విద్యాశాఖాధికారితో చర్చించామని తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని రవి తెలిపారు. ఈయన వెంట ఎఐఎస్ఎఫ్ నాయకులు మోహన్ ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు

- అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు
- ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పన ద్వారా అభివృద్ధికి నిజమైన సారథిగా నిలుస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బుధవారం కలివరం గ్రామపంచాయతీ పరిధిలో ముద్దాడ పేట గ్రామం వద్ద సుమారు 3కోట్ల 63 లక్షల నిధులతో సుమారు 5 కిలోమీటర్ల పనులు పూర్తి చేసిన ఆమదాలవలస నుండి వయ కనుగులవలస ముద్దాడ పేట రోడ్ ప్రారం భోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోనూ రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్టు వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోను సర్వమత గ్రంథాలుగా భావించిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి పాలన పట్ల ప్రజల్లో విశ్వసనీయత చెక్కు చెదరలేదని పేర్కొన్నారు. గత మూడున్నర ఏళ్లలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ అత్యుత్తమ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98 శాతం అమలుచేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వృద్ధులకు పింఛన్లు, పేదలకు రేషన్ మొదలుకుని అన్ని సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఏకైక సీఎం జగన్ అని పునరుద్ఘాటించారు.కుల, మత, ప్రాంతీయ విభేదాలకు తావులేకుండా అవినీతి రహిత పారదర్శ కంగా సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. యువతకు ఉపాధి కల్పన, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, జగనన్న విద్యా దీవెన, విద్యాకానుక, అమ్మఒడి, మత్స్యకార భరోసా, కాపు నేస్తం, అగ్రకులాల్లోని పేదలకు ప్రత్యేక కార్పొరేషన్ల ద్వారా అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం కిడ్నీ బాధితులను ఆదుకోవటంతోపాటు విమానాశ్రయాలు,నౌకాశ్రయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని రాష్ట్ర సమగ్ర అభివృద్ధి అంతే స్థాయిలో సంక్షేమాన్ని అందించటమే సీఎం ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నారన్నారు. ప్రజల్లో తన స్థానాన్ని మరింత పదిల పరుచుకొని ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా ఎంతో నిబ్బరంగా పాలన సాగి స్తున్నారన్నారు.ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల పథకాలు అమలుపరుస్తూ.. మూడేళ్లుగా ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డీ సీ సీ బి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్ బాబు స్థానిక సర్పంచ్ తొంపల ఉమా స్థానిక నాయకులు గురుగు బెల్లి గిరి,పైడి మురళి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ కూడలి వద్ద దీక్ష

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : ఏ.పి.జె.ఏ.సి అమరావతి మలిదశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా మంగళవారం శ్రీకాకుళం జిల్లా ఎపీజేఏసీ అమరావతి, అనుబంధ సంఘాల నాయకులు, ఉద్యోగులు నల్ల రిబ్బనులు ధరించి శ్రీకాకుళం నగరంలోని అంబేద్కర్ జంక్షన్ వద్దగల రెవెన్యూ గెస్ట్ హౌస్ వద్ద ఉద్యోగులు- విశ్రాంత ఉద్యోగులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగుల ప్రధాన 50 డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ, అమరావతి శ్రీకాకుళం జిల్లా చైర్మన్ కె.శ్రీరాములు, అసోసియేట్ చైర్మన్ పి.లక్ష్మణరావు, జనరల్ సెక్రెటరీ ఎస్.వి.రమణ, ఏపీ ఆర్ఎస్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.వేణుగోపాల రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్ చక్రవర్తి, సింహాచలం, మురళీధర్ నాయక్, డి.పద్మావతి, సెక్రెటరీ బి.వి.వి.యెన్. రాజు, జి.కె.శ్రీనివాసరావు, గణేష్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు డి.సోనికిరణ్, రాజారెడ్డి, సచివాలయం జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ విశ్రాంత రెవెన్యూ ఉద్యోగ సంఘ నాయకులు, జల్లేపల్లి రామారావు, ఎమ్. కాశీప్రసాద్, డి.చందు, క్లాస్ ఫోర్ ఉద్యోగుల సంఘ నాయకులు సిహెచ్. తారకేశ్వరరావు, డ్రైవర్ సంఘ నుండి నాగేశ్వర రావు, ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.త్రినాథ్, సెక్రెటరీ కె.దశరథుడు, వీఆర్వోల సంఘ నాయకులు, వీఆర్ఏల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమ పరిశీలకులుగా రాష్ట్ర వీఆర్వోల సంఘం అధ్యక్షుడు కె.అంజనీకుమార్(చంటి) హాజరయ్యారు.

చంద్రబాబును కలిసిన రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మెంబర్స్

విశాలాంధ్ర-రణస్థలం : ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచ్ల ఛాంబర్ మెంబెర్స్ బుధవారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి తమ బాధలు తెలుపు కున్నారు. ఈ కార్యక్రమాని కి రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర సర్పంచ్ సంఘము అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా నుంచి రాష్ట్ర సర్పంచుల సంఘం ఆర్గనైజేషన్ సెక్రెటరీ మరియు సర్పంచ్ వెంకట భానోజి నాయుడు మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పంచాయతీ అభివృద్ధికి నిధులు కొరత గురించి వివరించారు. రాష్ట్రం లో సర్పంచులకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు. వీరితో పాటుగా కృష్ణాపురం సర్పంచ్ గోండు శంకర్, పైడిభీమవరం సర్పంచ్ రౌతు శ్రీను, జీ సిగడాం సర్పంచ్ అప్పల నాయుడు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధినేత చంద్రబాబు నాయుడు స్పందిస్తూ రాబోయే రోజులలో సర్పంచులకు పూర్వ వైభవం తీసుకువస్తామని మాట ఇచ్చారు. మీరు ఇదేవిధంగా ప్రజలకు సేవచెయ్యమని కోరారు.

భావనపాడు గ్రీన్ ఫీల్డ్ పోర్టును ఎమ్మెల్సీ పరిశీలన

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం మూలపేట (భావనపాడు) గ్రీన్ ఫీల్డ్ పోర్టును ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు శంకుస్థాపన చేయనున్న తరుణంలో, కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్, ఎస్పీ రాధిక, విశ్వ సముద్ర కనస్ట్రక్షన అధినేత అనిల్ కుమార్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సభా ప్రాంగణం వద్దకు లక్షలాదిమంది అభిమానులు, ప్రజలు తరలి వచ్చే అవకాశాలు ఉన్నాయి అవకాశాలు ఉన్నాయని ఈ మేరకు ట్రాఫిక్ నియంత్రణ ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌రెడ్డి, తహసిల్దార్ చలమయ్య, మూలపేట సర్పంచ్ బాబురావు, సంతబొమ్మాలి వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావుతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మోదీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ

ప్రచార భేరిని జయప్రదం చేయండి

సీపీఐ నాయకులు సుందర్ లాల్, నారాయణస్వామి

విశాలాంధ్ర-కవిటి : మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ప్రజలను చైతన్యం చేయటానికి సీపీఐ పార్టీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరి జయప్రదం చెయ్యాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చాపర సుందర్‌లాల్, సీపీఐ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇంచార్జి ఎస్.నారాయణ స్వామిలు కోరారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఈనెల 14న నుంచి ప్రారంభించనున్న కార్యక్రమానికి సంబంధించి కంచిలి మండలంలోని శాసనం గ్రామం వద్ద పార్టీ నాయకులు, సభ్యులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలోని అన్ని రంగాల్లో అభివృద్ధి కుంటుపడిందని, పేదలను దోచి అదానీల వంటి కార్పొరేట్ శక్తులకు దేశ సంపద కట్టబెట్టడ మే పనిగా పెట్టుకుని సామాన్యుల కు తీవ్ర అన్యాయ్యం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ కు కారు చౌకగా కట్ట బెడు తున్నారని, మోడీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ఆర్ఎస్ఎస్ భావజాలంలో దేశాన్ని కాషాయ మయం చెయ్యాలని మతాల, కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధిపొందుతున్నారన్నారు. మోడీ పాలనలో దేశం తిరోగమనం దిశగా పయనిస్తుందని, మోడీ పాలనను సాగణంపకపోతే భవిష్యత్ తరాలకు పెను ముప్పు అన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాల మీద ప్రజలను చైతన్యం చేసి బీజేపీ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. మోడీ నయవంచన పాలన ను ప్రజలకు వివరించి దేశ అభివృద్ధికి, శ్రేయస్సు కోసం ప్రతీ ఒక్కరూ ఈ ప్రచార భేరిలో పాల్గొని జయప్రదం చెయ్యాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంచిలి మండల సీపీఐ కార్యదర్శి జాజి మొగ్గల తరణి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వై. మురళీ తదితరులు పాల్గొన్నారు.

సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్థానిక జెండాల వీధిలో నివాసం ఉంటున్న కే. సువాసిని భర్త కొంత కాలం క్రితం చనిపోగా, కాంట్రాక్టు పద్ధతిలో స్వీపర్ పని చేస్తూ కుటుంబ భారాన్ని మోస్తుందని, ఆ బాధ నుండి తేరుకొనే లోపే కూతురు యశోద అనారోగ్యం బారిన పడటం దురదృష్టకరమని సేవ సమితి సభ్యులు తెలిపారు. వైద్య పరీక్షల నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ వైద్యశాలలో చూపించగా యశోదని పరీక్షించిన వైద్యులు దీర్ఘ కాలిక టీబీగా నిర్ధారించటంతో తల్లి దుక్క సాగరంలో మునిగింది. యశోద ఒక్క సారిగా 45 కేజీల నుండి 17 కేజీల వరకు బరువు తగ్గటంతో ఏం చెయ్యాలో, ఎవరిని సహాయం అడగాలో తెలియక కూతురి ఆరోగ్యం కోసం ఆలోచిస్తూ తన ఆరోగ్యాన్ని కూడా మర్చిపోయి అనారోగ్యబారిన పడుతూ కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. విషయం తెలుసుకున్న సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు ముందుకు వచ్చి 50 కేజీల రైస్ తో పాటు, దాతల సాయంతో సమకూర్చిన రూ. 7వేలు బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 61వ వర్ధంతి

విశాలాంధ్ర-పాతపట్నం : భారతదేశం గర్వించదగ్గ ఇంజనీరు, పండితుడు, రాజనీతజ్ఞుడు అయిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 61 వర్ధంతి కార్యక్రమం పాతపట్నం మండలకేంద్రంలో గల పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఆఫీస్ ఆవరణలో రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్ షణ్ముఖరావు పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య మైసూర్ లో గల ఆనకట్ట కృష్ణరాజ సాగర్ కు ఛీఫ్ ఇంజనీర్ గా పని చేశారని, హైదరాబాదును మూసీ నది వరదల నుంచి రక్షించడానికి పథకాలను రూపొందించాడని, విశాఖపట్నం ఓడరేవును సముద్రపు కోత నుండి రక్షించే వ్యవస్థను రూపొందించారని అన్నారు. కార్యక్రమంలో జగదీశ్వరకుమార్, జ్యోతిర్లత, చిన్నారావు, తేజ, నీలకంఠం, హేమలత తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో ఐ.యల్.యమ్. క్యాంపస్ డ్రైవ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : స్థానిక కాకినాడ ఆదిత్యా డిగ్రీ కళాశాలలో బెంగుళూరు కు చెందిన ప్రముఖసంస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజ్ మెనేజ్‌మెంట్ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూ నకు సుమారు 250 మంది విద్యార్థులు హాజరుకాగా 115 మంది ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ యస్ వి.వేణుగోపాల్ తెలిపారు. బుధవారం విద్యార్థులు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రతీ యేడాది విద్యార్థులకు అత్యుత్తమ కంపెనీల నుండి అత్యధిక క్యాంపస్ ఇంటర్వ్యూ లను నిర్వహిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం తమ శ్రీకాకుళం ఆదిత్య కళాశాల నుండి 856 ఉద్యోగాలను విద్యార్థులకు కల్పించామనీ, డిగ్రీ కళాశాలల చరిత్రలోనే ఒక రికార్డు అనీ తెలిపారు. కళాశాల అకడెమిక్ డైరెక్టర్ బీ వి ఎల్ నాయడు మాట్లాడుతూ తమ ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డిగ్రీ మొదటి సంవత్సరం నుండే క్యాంపస్ ఇంటర్వ్యూ లకు తగు శిక్షణ అందిస్తున్నామనీ తద్వారా వారు వివిధ కంపనీల క్యాంపస్ ఇంటర్వ్యూ లలో అత్యధిక విద్యార్థులు ఎంపిక కాగలుగుతున్నారని తెలిపారు. ఇంటర్వ్యూలలో ఎంపికయిన విద్యార్థులకు రూ.2.5 లక్షల వార్షిక వేతనం లభిస్తుందనీ తెలిపారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఎంపికయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎస్. శేషారెడ్డి, సెక్రెటరీ ఎన్. సుగుణారెడ్డి, కళాశాల డైరెక్టర్ బి, చక్రవర్తి, కళాశాల అధ్యాపక సిబ్బంది అభినందించారు.

గోనామరి గెడ్డపై వంతెన నిర్మాణ పనులు చేపట్టాలి

- కలెక్టర్‌కు వైయస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ వినతి

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ పంచాయతీ పరిధిలో గల పెద్ద కర్రివానిపాలెం గ్రామం వద్ద గోనామరి గెడ్డ (కాలువ)పై వంతెన నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియ సాయిరాజ్ కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే పలు సమస్యలపై కలెక్టర్‌కు వివరించారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రం అలాగే విశాఖపట్నం జిల్లాలలో చదువుతున్న 8 మంది బెంతు ఒరియా విద్యార్థులకు బెంతు ఒరియా కులం జగనన్న విద్యా దీవెన ఫీజు రీయింబర్స్‌మెంట్ అందలేదనీ 8మంది విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన పథకం వర్తింప చేయాలనీ కోరారు. కంచిలి మండలం లోని జగనన్న కాలనీ ఇండ్ల నిర్మాణం, రోడ్లు, సి.సి.డ్రెయిన్లు, ప్రభుత్వ నిర్మాణాలు చేపట్టేందుకు సుదూర ప్రాంతాల నుంచి ఇసుకను తీసుకువస్తున్నందున ప్రభుత్వ పనుల కోసం కంచిలి మండలంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం మండల ఎంపిపి ప్రతినిధి కారింగి మోహన్‌రావు, సర్పంచులు పిట్ట మామయ్య, డిల్లిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారంజకంగా వైసీపీ పాలన : మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-మందస : రాష్ట్రంలో వైసీపీ పాలన ప్రజారంజకంగా సాగుతోందని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి నాలుగేళ్ల పాలన గురించి మరోసారి ప్రజలల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం మండలం తాళ్లగురంటి పంచాయతీ సర్పంచ్ సవర బసంతి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ప్రస్తుత వైసీపీ పాలనకు ఎంతో తేడా ఉందని, ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న పథకాలు వర్తిస్తున్నాయని అన్నారు. అర్హులైనవారు ఎక్కడ ఉన్నా వారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వం ఇంత మంచి పనులు చేస్తుంటే సంతోషించాల్సింది పోయి దుష్ప్రచారం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి ఎల్లో మీడియా ఎన్ని అబద్ధాలు చెప్పినా వాటిని ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని, వచ్చే ఎన్నికల్లో జగన్మోహనరెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రైతుల బాగు కోసం వృద్ధులు, మహిళలు, విద్యార్థులు కోసం ముఖ్యమంత్రి తీసుకున్న చర్యలు దేశంలో ఏ రాష్ట్రంలోను ముఖ్యమంత్రులు తీసుకోలేదని గుర్తు చేశారు. నాలుగేళ్లల్లో చేపట్టిన సంస్కరణలు నవ్యాంధ్ర అభివృద్ధికి సూచకలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి డొక్కరి దానయ్య, జెడ్‌పిటిసి సవర చంద్రమ్మ, మండల పార్టీ అధ్యక్షులు అగ్గున సూర్యారావు, ఎంపిటిసి అనిత, మండల యూత్ అధ్యక్షులు మడియా రామక్రిష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షులు సురేష్‌పాణిగ్రాహి, క్లస్టర్ ఇన్‌చార్జీలు బాడ జగన్నాయకులు, దల్లి జానకిరెడ్డి, బృందావన్, హరిక్రిష్ణలతో పాటు ఎంపిటిసిలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటింటికి వైద్య సేవలు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం పిహెచ్సి పరిధిలో కొత్తకోట గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటింటికి వైద్య సేవలు అందించడం జరుగుతుందని డాక్టర్ బమ్మిడి జ్యోతిర్మయ తెలియచేశారు. బుధవారం ప్రతి ఇంటికి వెళ్లి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎల్.సరోజిని, ఎమ్.ఎల్.హెచ్.పి.వై.బాల, ఏ.ఎన్.ఎం. బి.తేజేశ్వరి, డీ.ఈ.వో. జే.ధనలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ వి.భాస్కరరావు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో సిసి డ్రైన్ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలోని తెలికిపెంట పంచాయతీ ఎల్వీఎం అగ్రహారంలో ఎంపీ ల్యాండ్ నిధుల నుండి ఐదు లక్షల రూపాయలతో సిసి డ్రైన్ పనులను తెలికిపెంట పంచాయతీ సర్పంచ్ ప్రతినిది, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో వార్డు నెంబర్లు నందివాడ ప్రసాదరావు, మన్మధరావు, గోవిందరావు, రమణ, రామారావు, అరసవల్లి కృష్ణమూర్తి, తిరుపతిరావు, హరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలి

డిఎల్‌డివో, మండల ప్రత్యేక అధికారి అలివేలి మంగమ్మ

విశాలాంధ్ర-కవిటి : ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేవిధంగా చర్యలు చేపట్టాలని డీఎల్డీవో, మండల ప్రత్యేక అధికారి అలివేలిమంగమ్మ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పి.సూర్య నారాయణ రెడ్డి అధ్యక్షతన మండల అధికారులు సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సచివాలయాల్లో రికార్డులు నిర్వహణ, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హులైన ప్రతి పేద లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అదేవిధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం జగతి, బెజ్జిపుట్టుగ సచివాలయాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల వివిధ శాఖాధికారులు,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ జాబ్‌కార్డులివ్వాలి

విశాలాంధ్ర-సోంపేట : అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్‌కార్డు అందజేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జాతీయ ఉపాధిహామీ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి వేతనదారుడికి రోజుకు 272 రూపాయలు వేతనం వచ్చేటట్లు కృషి చేయాలని సూచించారు. ప్రస్తుత వేసవిలో చెరువులు, మదుములు, కాలువ పనులు చేపించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడిఓ వెంకటరమణ, ఎపిఓ ప్రమీల, తడక జోగారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

దొంగ నోట్ల కేసులో ఇద్దరి అరెస్ట్

రిమాండ్‌కు తరలింపు

విశాలాంధ్ర-టెక్కలి : యాక్సిస్ బ్యాంకు డిపాజిట్ మెషీన్‌లో రూ.44 వేలు (88-500 నోట్లు) దొంగ నోట్లు జమ చేసిన ఘటనలో బ్యాంకు మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేయడం చేశారు. దర్యాప్తులో భాగంగా కేసుకు సంబంధం ఉన్న టెక్కలి కోదండ రామవీధికి చెందిన సవర ప్రమోద్ (పాలకొండ రవాణా శాఖలో కానిస్టేబుల్), పట్నాన అమృత్ సాగర్ లను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలి పారు. ఈ ఘటనకి సంబంధించి ఇంకా పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతుందని, వీరు ఇరు వురి నుండి మరో రూ.35,500 విలువ చేసిన నకిలీ నోట్లు బుధవారం స్వాధీనం చేసుకున్నారని, సదరు నకిలీ నోట్లు పలాస ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ద్వారా వీరి వద్దకు వచ్చినట్లు తెలుస్తోంది. ఆమేరకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

విశాలాంధ్ర

ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-పలాస : అర్హులైన ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ బెల్లాల శ్రీను అన్నారు. బుధవారం 14వ వార్డులో జగనన్నే 'మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మళ్లీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును ఎమ్మెల్యేగా ప్రజలే గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో పలాస వైస్‌చైర్మన్ బొర బుజ్జి, కుమార్ షాహు, కింతలి కృష్ణవెంకటరావు, వాసు, శశి, సర్వేశ్వరరావు, సిందిరి నరేష్‌లు పాల్గొన్నారు.

జై జగన్.. జై రెడ్డి శాంతి

విశాలాంధ్ర-హిరమండలం : బుధవారం మండలకేంద్ర మైన హిరమండలం మేజర్ పంచాయతీలోని అందవరం వీధి, గిరిజలావీధి, కోట్ని వీధులలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం పిఎసిఎస్ అధ్యక్షులు అందవ రం వెంకట్ సురేష్, మండలవైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణల శారధ్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సీఎం జగన్ చేస్తున్న రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పాలన ను ఓటర్లు కు వివరించారు. ఓటర్లచే జై జగన్, జై రెడ్డి శాంతి అని హోరేత్తించారు. సీఎం స్టిక్కర్ ను ఇంటింటికి, సెల్ ఫోన్‌కి అంటించారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ రెడ్డి శాంతిని పాతపట్నం ఎమ్మెల్యేగా, సీఎం జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటా మన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు బూర శ్రీనివాస్, అల్లు కృష్ణారావు, వార్డు మెంబర్ టి మాధవ్ రెడ్డి, బి.మాధవ, నక్క ఆనంద్, గొర్లె సురేష్, టి.తావుడు, పి.శంకర్, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ కామేశ్వరరావుకు జిల్లా ఎస్పీ అభినందన

విశాలాంధ్ర-పాతపట్నం : మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పాతపట్నం స్టేషన్ వారు తీసుకున్న చర్యలు అందరికీ ఆదర్శవంతమైనవని శ్రీకాకుళం జిల్లా ఎస్పి జి.అర్.రాధిక పాతపట్నం పోలీసు వారిని, ఎస్ఐ ఎస్.కామేశ్వరరావు ను అభినందించారు.

నిండు కుండల్లా సాగునీటి చెరువులు

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలోని పలు గ్రామాల్లో సాగునీటి చెరువులో నిండు కుండల్లా దర్శనమిస్తున్నాయి. వేసవిలో కూడా సాగునీటి చెరువులు నిండా నీటితో ఉన్నాయి. జలుమూరు మండలం కోన సింహాద్రిపేట, వెలుసోద, కరకవలస, తిమడాం, అల్లాడ, రామకృష్ణాపురం తదితర గ్రామాల్లో సాగునీటి చెరువులు నిండుగా ఉన్నాయి. వంశధార వంశధార ఎడమ కాలువ నీటితో చెరువులు నిండా నీటిని నింపుకున్నామని ఆయా గ్రామాల రైతులు చెబుతున్నారు.

చంద్రబాబును కలిసిన గొండు శంకర్



విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో సర్పంచుల కమిటీ నాయకులతో సమావేశం అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుదుని ప్రత్యేకంగా మంగళగిరి కేంద్ర కార్యాలయంలో శ్రీకాకుళం నియోజకవర్గం టీడీపి యువ నాయకులు, జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు గొండు శంకర్ మంగళవారం కలిశారు. ఈసందర్భంగా యువకు లకు 40శాతం ఇస్తామన్న సందర్భంలో శ్రీకాకు ళం నియోజకవర్గం శాసనసభ అభ్యర్థిగా, పార్టీకి ప్రజలకు సేవచేసే అవకాశం నాకు కల్పించవలసి నదిగా కోరుతూ దరఖాస్తును, బయోడేటాను సమర్పించడం జరిగినదని శంకర్ తెలిపారు.

దుర్గారావు మృతి తీరనిలోటు



విశాలాంధ్ర-రణస్థలం : రజక వృత్తుదారులు సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షులు మలిచర్ల దుర్గారావు మృతి రజక కులానికి తీరని లోటని, రజక కులం అభివృద్ధి కోసం కృషి చేసే మూల స్థంభం కోల్పోయామని శ్రీకాకుళం జిల్లా రజక సంఘం నాయకులు గురజాపు రాము, నౌపాడ రామారావు, దర్మవరపు శంకరరావు, సోపేటి రామారావు, జొన్నాడ భాస్కరరావు ఆవేదన వ్యకం చేశారు. గత 30 సంవత్సరాలుగా రజకుల సాంఘీక, ఆర్ధిక, రాజకీయ తదితర సమస్యల కోసం జీవతాంతం కృషి చేసిన వ్యక్తి దుర్గారావు అని గుర్తు చేసుకొన్నారు. రజకులు సమస్యలపై మంచి అవగాహన ఉన్న నాయుకుడు దుర్గారావు. రజకులు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసేవాడని తెలిపారు. దుర్గారావు మృతి వార్త వినగానే రజకులంతా సలించిపోయారు. విజయనగరం జిల్లాలో గ్రామ గ్రామాన తిరిగి రజకులు సమస్యలు పరిష్కారానికి కృషి చేసిన రజకులు ఆణిముత్యం దుర్గారావుని ఆయన సేవలు మరువలేని వని కొనియాడారు. దుర్గారావుకు ఆత్మ శాంతి కలగాలని భగవంతుడిని కోరుకొన్నారు. ఈ సమావేశంలో రణస్థలం మండలం రజక సంఘం నాయకులు దమరసింగి మహాలక్ష్మి, మోసంగి రామారావు, తామాడ గోపాల్, లావేటి రాజు, మురపాక అప్పన్న, కోస్టు గొల్లబాబు, కోస్ట పాపారావు, తామాడ ప్రసాద్,శీల రామారావు, తోడాడ రమణ, సోపేటి సూర్యనారాయణ, సీల సురేష్, తామాడ అప్పలరాజు, శీల రాంబబాబు, తదితరులు ఉన్నారు.

టీడీపీలోకి తలగాన..?

విశాలాంధ్ర-పలాస : పలాస మండల వైసీపీ నాయకులు పెదంచల గ్రామానికి చెందిన తలగాన నర్సింహమూర్తి టీడీపీలోకి చేరేందుకు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. స్వతహాగా కాంగ్రెస్ పార్టీకి అభిమాని నర్సింహ వైసీపీ పార్టీ ప్రారంభంలోనే ఆ పార్టీ అభివృద్ధికి కృషితో పాటు రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు విజయానికి మండల, గ్రామ స్థాయిలో కృషి చేసి మంత్రి అప్పలరాజు దృష్టిలో స్థానం సంపాదించారు. అయితే తన కుటుంబంలో ఒకరికి అన్యాయం జరిగిందని, దానిని మంత్రి డాక్టర్ అప్పలరాజు పట్టించుకోలేదని ఆవేదనతో గత కొంత కాలంగా పార్టీలో ఉన్నా మంత్రికి దూరంగా ఉంటూ వస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల జరిగిన రెవిన్యూ స్పందన కార్యక్రమంలో ఒక సమస్యపై వినతిపత్రం అందించేందుకు వెళ్లి మంత్రి డాక్టర్ సీదిరిని కలిసినట్లు తెలుస్తోంది. అనాటి నుంచి పార్టీలో ఉంటూ గతంలా పని చేస్తారని అనుకున్న తరుణంలో నర్సింహ తెలుగుదేశం పార్టీలో చేరిపోయేందుకు టీడీపీ నాయకులతో మంతనాలు జరిపారని, ముహుర్తం కూడా ఖరారు చేసినట్లు తెలుస్తోంది. అయితే అదే గ్రామానికి చెందిన పీరుకట్ల విఠల్ జిల్లా స్థాయి నాయకుడుగా ఎదుగుతూ వచ్చారు. అదే గ్రామానికి చెందిన నర్సింహ తెలుగుదేశం పార్టీలో చేరితే రాబోయే ఎన్నికల్లో ఈయన పాత్ర ఏమిటో తెలుస్తోంది.

జ్వర పీడితులకు తక్షణమే వైద్యం అందజేయాలి

ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని సి. హెచ్. కపాసుకుద్ది గ్రామ ప్రజలు గత కొద్ది రోజులుగా తీవ్రమైన జ్వరాలు బారిన పడి బాధపడు తున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, స్థానిక సర్పంచ్ సనపల జానకిరావు, ఎంపీటీసీ సనపల కృష్ణారావు తో కలిసి రాజపురం పీహెచ్సీలో వైద్యున్ని సంప్రదించి వివరాలు తెలియజేశారు. సి. హెచ్. కపాసుకుద్ది ప్రజలకు పట్టి పీడిస్తున్న జ్వరాలకు గల కారణాలు తెలుసుకొని నివారణ చర్యలు చెప్పట్టి త్వరితగతిన జ్వరాలు తీవ్రత తగ్గే విధంగా గ్రామం మొత్తం శానిటైజ్ చేసి జ్వరాలతో బాధపడుతున్నవారికి వైద్య సేవలందించాలని రాజపురం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు, సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మేష సంక్రమణం భక్తుల అన్న సంతర్పణకు విరాళం

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రమైన కవిటిలో శ్రీచింతామణి అమ్మవారి మేష సంక్రమణ మహోత్సవం శుక్రవారం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించేందుకు ఆలయ కమిటీ వారు సర్వం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఇచ్చాపురం జనసేన పార్టీ నాయకులు లొల్ల రాజేష్ చింతామణి మేష సంక్రమణ కార్యక్రమానికి వచ్చే భక్తులకు అన్నసంతర్పణకు అవసరమయ్యే పూర్తి ఆహార సామాగ్రి కి అవసరమయ్యే నగదును చెక్కు రూపంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఉషోదయ యువజన సంఘం అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్, పోళ్ళాయి లక్ష్మణమూర్తి, వైఎస్ రమణ, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రాజేశ్వరిని సస్పెండ్ చేయడం అన్యాయం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఏపీజీఈఏ జిల్లా కార్యదర్శి కుమారి ఎ. రాజేశ్వరిని అక్రమంగా సస్పెండ్ చేయడం సరికాదని, వెంటనే ఆమె సస్పెన్షన్ రద్దు చేసి యధాస్థానంలో తిరిగి పునర్నియామకం చేయాలని ఏపీజీఈఏ నాయకులు కోరారు. బుధవారం స్థానిక జెడ్పీ గెస్ట్‌హౌస్ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేశ్వరి ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా అక్రమ డెప్యూటేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాయడంతో దానిని తప్పుపట్టి కమర్షియల్ ట్యాక్స్ శాఖ వారు సస్పెండ్ చేశారని, డోమ్ రూల్-3, 26 ప్రకారం సస్పెండ్ ఆర్డరు ఇచ్చారన్నారు. ఈ విషయంపై తగు న్యాయం జరగని పక్షంలో రాష్ట్ర కార్యవర్గాన్ని సంప్రదించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ పత్రికా సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఇప్పిలి నారాయణరావు, రాష్ట్ర కార్యదర్శి గొంటి తిరుపతిరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కిల్లారి నారాయణరావు, జిల్లా పట్టణాధ్యక్షులు పి. జయమ్మ, కార్యనిర్వాహక కార్యదర్శి ఎం. సంతోష్‌కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎస్. సూర్యచంద్ర, ఖజానా శాఖ సీహెచ్. సమతారాణి తదితరులు ఉన్నారు.

సమస్యలను తెలుసుకోవటానికి ప్రజల లోగిళ్లకు : స్పీకర్

విశాలాంధ్ర-ఆమదాలవలస : సీఎం వైఎస్ జగన్ పరిపాలన జనం మెచ్చిన పాలన అని, జన సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మూడేళ్ల జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ జనం ఆనందగా ఉన్నారన్నారు. బుధవారం బూర్జ మండల పరిధిలోని పాలవలస గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి మూడేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్దిని తెలియజేస్తూ లబ్ధిపత్రాలను స్పీకర్ అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు ప్రజానీకంతో ముఖా ముఖిగా మాట్లాడారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశం అని ఆయన తెలియజేశారు. గత మూడేళ్ల జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ఎలా ఉంది అంటూ అడిగి తెలుసుకున్నారు. నవరత్న పథకాలు అమలు ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాగా పని చేస్తున్నారని ప్రజలు చెబుతు న్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జీ పురపు రామారావు,మండల పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు, స్థానిక నాయకులు డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, సీనియర్ నాయకులు జల్లు అప్పల స్వామి నాయు డు,వైస్ ఎంపీపీ బుడుమురు సూర్యారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఐ.వెంకటరావు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సర్పంచులు ఎంపీటీసీలు అధి కారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

సమగ్ర దర్యాప్తుతో శిక్షల శాతం పెరగాలి : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : కేసులు దర్యాప్తును సూక్ష్మ కోణంలో ను, నిశితమైన ఆధారాలతో దర్యాప్తు చేసి ముద్దాయలకు న్యాయ స్థానలు ద్వారా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యా లయంలో జిల్లాలో నమోదైన నేరాలపై ఎస్పి జి.ఆర్. రాధిక శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులుతో నెలవారీ నేర సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ముందు గా తీవ్రమైన నేరాలు దర్యాప్తు, రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలు, సీసీ కెమెరాల ఏర్పాటు, పాక్సో, ఎస్.సి,ఎస్.టి కేసులు ఇతరత ముఖ్యమైన నేరాలపై క్రైమ్ రివ్యూ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలపై జరిగిన నేరాల్లో ఫిర్యాదు అందిన వెంటనే సకాలంలో స్పందించి నేర స్థలానికి చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించి సరైన సాక్ష్యాలు ఆధారాలు సేకరించి 60 రోజులలోగా దర్యాప్తు పూర్తి చేసి కేసుకు సంబంధించిన అన్ని రకములైన పత్రాలతో కోర్టులో అభియోగం పత్రాలని దాఖలు చేయాలని సూచించారు. యస్.సి,యస్.టి కేసులు, ఫోక్సో వంటి ముఖ్యమైన అన్ని కేసులలో ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సాక్ష్యాధారాలు సేకరణలో, సాక్షిలును విచారణలో జాగ్రత్తలు పాటిస్తు, ప్రాంతీయ ఫోరెన్సిక్ ల్యాబ్‌నకు సంబంధిత ఆధారాలను పంపించిన అనంతరం వారు ఇచ్చిన నివేదిక మేరకు దర్యాప్తుని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. సాంకేతికతతో త్వరితగతిన సైబర్ కేసులను దర్యాప్తును చేయాలన్నారు. మహిళ పోలీసులను సమన్వయం చేసుకుంటూ దిశ యాప్, సైబర్ మోసలుపై గ్రామ, పట్టణ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించి అన్ని రకల సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలులో చైతన్యం తీసుకురావాలనిన్నారు. క్రైమ్ నేరాలపై అలసత్వం పనికిరాదని, సమాచారం అందిన వెంటనే స్పందించి నేర్షలంను పరిశీలించాలన్నారు. స్టేషన్ పరిదిలో ఎక్కువ నేరములకు తీవ్రమైననేరాలకు పాల్పడిన వారిపై షీట్ ఓపెన్ చేయాలనీ, రౌడీ షీటర్లపై ప్రత్యేకమైన నిఘా ఉంచాలన్నారు. పాత నేరస్తుల ను తరువుగా చెక్ చెయ్యాలని, దొంగతనాలు జరగకుండా ముఖ్యమైన ప్రాంతాలలో తగిన బీట్లు, పికెట్స్, లర్కింగ్ పాయింట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరువుగా బీట్ చెక్ చేసుకొని సిబ్బందికి సూచనలు ఇవ్వాలని అలాగే దొంగతనాలను అరికట్టాలని, స్టేషన్ కు వచ్చు పిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికీ తగిన న్యాయం చేయాలనీ పేర్కొన్నారు.

ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు ప్రశంస పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ రిపబ్లిక్ డే పరిష్కరించుకుని అప్పటి జిల్లా కలెక్టర్ చేతుల మీద అందుకోవాల్సిన ప్రశంస పత్రాన్ని అప్పుడు అందుబాటులో లేని డీఎస్పీ జీ శ్రీనివాసరావు బుధవారం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. అదే విధంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మిస్సింగ్ కేసులు చేదన, సీసీ కెమెరాలు ఏర్పాటు వంటి అంశాలలో ప్రతిభ కనబరిచిన రెండవ పట్టణ సీఐ శ్రీనివాసరావు, వివిధ పోలీసు స్టేషన్లు ఎస్సైలు ఎచ్చెర్ల ఎస్ఐ సత్యనారాయణ, ఒకటవ పట్టణ ఎస్ఐ బి.గణేష్, పాతపట్నం ఎస్ఐ కామేశ్వరరావు, హిరమండలం ఎస్ఐ నారాయణస్వామి,కోటబొమ్మలి ఎస్ఐ మహమ్మద్ అలీ,బారువ ఎస్ఐ బి.సత్యనారాయణ, టెక్కలి ఎస్ఐ ఎల్ రామకృష్ణ,నరసన్నపేట ఎస్ఐ వై సింహాచలం, నందిగామ ఎస్ఐ అమిద్ మహమ్మద్ అలీ అనువారికి జిల్లా ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వరరావు,డీఎస్పీలు ఎం.మహేంద్ర, సి. హెచ్.ప్రసాదరావు, జి.శ్రీనివాసరావు,డి ప్రసాదరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్స్, వివిధ పోలీసు స్టేషన్‌ల సబ్ ఇన్స్పెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్



విశాలాంధ్ర-కవిటి : రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ చెప్పారు. ఈ మేరకు బుధవారం రాజపురం గ్రామాలలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గృహసారథలు, సచివాలయ కన్వీనర్లు,వాలంటీర్లు, నాయకులతో కలిసి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సనపల జానకిరావు,ఎంపీటీసీ సభ్యులు సనపల కృష్ణా రావు,సత్యనారాయణ పాడి, పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్, బెందాళం ఢిల్లీ బాబు, బుడంకాయల వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

కవిటిలో... మండల కేంద్రం కవిటి మేజర్ పంచాయతీలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం, వైయస్ రమణ, పిన్నింటి జయరావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలపై అల్లుకున్న నిర్లక్ష్యం



విశాలాంధ్ర-జలుమూరు : మండలం దాలప్పపేట గ్రామం వద్ద విద్యుత్ స్తంభాలకు పనికిరాని పిచ్చి మొక్కలు అల్లు కొన్నాయి. విద్యుత్ స్తంభాల పైవరకు పిచ్చి మొక్కలు, పిచ్చి పాదులు అల్లుకుపోవడం వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు చెబుతున్నారు. విద్యుత్ శాఖ ఏఈ వారణాసి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరిస్థితిని పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు.

టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-నందిగాం : ఉపాధి హామీ పథకం వేతన దారులకు కనీస వేతనం అందేలా చూడాలని నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హెచ్‌వి రమణమూర్తి ఏపీఓ నాగరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల సమీక్షా సమావేశంలో పాల్గొని ఎంపీపీ వేతనదారులతో పూర్తిస్థాయిలో పనిచేయించి ప్రభుత్వం అమలు చేస్తున్న వేతనం రూ.272లు ప్రతి ఒక్క వేతన దాదుకి అందేలా చూడాలని అన్నారు. వేసవి దృష్ట్యా పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేయాలని వేతనదారులు వేగంగా ఉదయం 6:30కే పని ప్రదేశానికి తీసుకెళ్లి పని చేయించే బాధ్యత అసిస్టెంట్లు మేట్‌లదేనని అన్నారు. జిల్లాలో నందిగామ మండలం లో తక్కువగా వేతనం ఉందని కనీసం రూ.250 నుంచి 272 వరకు వచ్చే విధంగా జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచే విధంగా చూడాలని ఎంపీపీ నలుపు శ్రీరామమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో చిన్ని జోగారావు, ఈసీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అభివృద్ధి కావాలంటే చంద్రబాబునాయుడు రావాలి

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలోని మతలాబుపేట పంచాయితీలో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని జిల్లా పార్లమెంటరీ ఇన్చార్జ్ కూన రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ధరలు మండిపోతున్నా యని, నిరుద్యోగిత పెరిగి పోతుందని, ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రస్తుతం డబ్బులు పంచితే సరిపోతుందని ఆలోచనతో ప్రభుత్వ నడుచుకుంటుందని, అభివృద్ధి లేనప్పుడు నగదు ప్రవాహం ఆర్థిక మాంధ్యానికి దారితీస్తుందని అన్నారు. ద్రవయోల్బణం వలన ధరలు స్థిరత్వం కోల్పోయి ఆర్థిక అస్తిత్వం ఏర్పడిందని అన్నారు ఇటువంటి దుర్భరమైన పరిస్థితి రాష్ట్రానికి రావడం బాధాకరమని, అయితే ఇలాంటి పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని కాపాడగలిగే వ్యక్తి చంద్రబాబు అని గమనించాలని 'అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు రావాలని అన్నారు" విద్యార్థులంతా ప్రతి విషయాన్ని స్థూలంగా అన్వేషణ చేసి మీ తల్లిదండ్రులకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని లేనిపక్షంలో మీ అభివృద్ధి సంకట పరిస్థితిలో ఉంటుంది అనే విషయాన్ని గమనించగలరని చెప్పారు. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నందివాడు గోవిందరావు, కొత్తూరు మండలం ఆకులు తంపర పంచాయతీ సర్పంచ్ నాగాల అప్పన్న, మండల అధ్యక్షులు అంబాల రాంబాబు, మండల నాయకులు నూక కోటేశ్వరరావు, కూటికొప్పల కోటేశ్వరరావు, కొర్ను సూర్యనారాయణ, లావేటి పూర్ణ రావు, చిన్నాల అప్పారావు, కందుల వెంకటరమణ, ఎండ రామారావు, ఎచ్చెర్ల తవుడు, కొమనాపల్లి రవి కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

ఏరియా కోఆర్డినేటర్‌గా రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సేర్ఫ్) ద్వారా ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ కార్య క్రమా లను నవరత్నాల పేరుతో గ్రామీణ ప్రజలకు లబ్ధి చేకూర్చుతున్న కార్యక్రమాల పర్యవేక్ష ణకు ఎచ్చెర్ల, ఆమదాలవలస నియోజక వర్గాలకు ఏరియా కోఆర్డినేటర్ గా పి.రవి కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన డి.ఆర్.డి.ఎ.లో డి.పి.ఎం. ఫైనాన్స్‌గా పనిచేశారు. బుధవారం శాసనసభాపతిని మర్యాదపూర్వకంగా కలుసుకొని, మండల మహిళా సమాఖ్యలో బాధ్యతలు తీసుకున్నారు. మండల మహిళా సమాఖ్య సిబ్బంది సమీక్ష సమావేశమునకు అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి పుష్ప గుచ్చంతో స్వాగతించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం. పైడి కూర్మా రావు తో పాటు అకౌంటెంట్ కళ్యాణి, క్లస్టర్ కోఆర్డి నేటర్లు రమణ, చంద్రరావు ఉమా, జగదీష్ ఎఫ్.పి.ఓ. సి.సి. రామప్పదు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా వైసీపీ బృందాల పర్యటన

విశాలాంధ్ర-పొందూరు : పొందూరు మండలంలో గ్రామగ్రామాల్లో ప్రభుత్వపాలనపై అభిప్రాయాలు వెల్లువై సాగాయి. వైకాపా పార్టీ పిలుపు మేరకు గ్రామాల్లో ఏ మేరకు పథకాలు అందాయి, ఇది ప్రజా ప్రభుత్వం కాదా? ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేయా లేదా జనం కోసం జగనన్న చేసే సేవలు ప్రజలు సంతృప్తి చెందుతున్నారా లేదా అన్న విషయాన్ని ప్రతి గ్రామంలో వైసీపీ బృందాలు గడప గడప చేరుకుని ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంమండల ఎంపీపీకిల్లి ఉషారాణి, జడ్పిటిసి లోలుగు కాంతారావు,మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త గుడ్ల మోహనరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, కంబాపు సూర్యారావు వంటి మండల నేతలు మండల నలుమూలలో వైసీపీ జెండాలను జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్లను ప్రజా అంగీకారంతో ప్రతి ఇంటా అతికించారు.

నేమాస్త్రం అనే కషాయాన్ని రైతులు తయారీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : మండలం తండేవలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులు నేమాస్త్రం అనే కషాయాన్ని తయారు చేసుకున్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఈశ్వర్ మాట్లాడుతూ ఈ కషాయాన్ని రైతులు అపరాలపై పిచికారి చేయడం కోసం తయారు చేసుకున్నారని అన్నారు. అదేవిధంగా ప్రకృతి సాగులో కషాయాలు తయారీకి ఏ విధమైనటువంటి ఖర్చు అనేది ఉండదని తెలియజేశారు. అందువలన పూర్తిగా ఎరువులు పురుగు మందులు అవసరం లేకుండా కేవలం మన చుట్టూ లభించే సహజ వనరులతో కషాయాలు తయారు చేసుకుని పంటలపై ఉపయోగించి రైతులు పెట్టుబడులు తగ్గించుకొని అధిక దిగుబడులను పొందాలంటే ప్రకృతి సాగు పద్ధతులను పూర్తిగా ఆచరించవలసి ఉంటుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పావని పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన జయప్రదం చేయండి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండలం మూలపేట (భావనపాడు) గ్రీన్ ఫీల్డ్ పోర్టు శంకుస్థాపనకు ఈ నెల19 న విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమాయత్తం కావాలని గోవిందపురం సర్పంచ్ రేయి రామిరెడ్డి, మండల వైకాపా యువ నాయకులు ప్రసాదరెడ్డి అన్నారు. బుధవారం గోవిందపురం పంచాయతీ సచివాలయం వద్ద జగనన్న నువ్వే మా దిక్కు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైకాపా ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు ఇంతవరకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సనపల డిల్లేశ్వరరావు, సచివాలయం అధికారులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి కొరత రానివ్వకండి



విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ప్రస్తుత వేసవికాలం తరుణంలో మండలంలో కల ప్రజలకు తాగునీటి సమస్య రానివ్వకుండా ముందు చర్య జాగ్రత్తలు తీసుకొని త్రాగునీరు సరఫరా చేసి కార్యక్రమం చేయాలని ఎంపీపీ ప్రతినిధి మెరుగు అప్పారావు, పిఎసిఎస్ చైర్మన్ జగన్నాయకులు (గోవిందరావు) అన్నారు. బుధవారం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నీటి ఎద్దడి గ్రామాలను గుర్తించి ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి ఉమా సుందరి, ఏ ఈ మధు, పిఓపిఆర్డి హనుమంతు శశిభూషణరావు, మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

గంగువాడలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం

విశాలాంధ్ర-పాతపట్నం: మండలం గంగువాడ సచివాలయ పరిధిలో పెద్ద మల్లీ పురం గ్రామవంచాయతీ నందు జగనన్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులుతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమమును చేపట్టి మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ ఇంటింటికీ తిరుగుతూ మన జగనన్న పాలనలో జరుగుతున్న మంచిని వివరిస్తూ, గత ప్రభుత్వ పాలకుల అరాచకాలను వివరిస్తూ వారి పాలనకు మరియు ప్రస్తుత మన జగనన్న సంక్షేమ పాలనపై వ్యత్యాసంను తెలుపుతూ జగనన్న పాలనపై ప్రజాభిప్రాయాన్ని మండల జగనన్న సచివాలయ కన్వీనర్ ఏనుగుతల సూర్యం వివరించారు.